# <u>ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

**ది.19-07-2021 సోమవారము** ఉదయము గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు G.O.Ms.No.198 MA, dt.24-11-2020 పై ప్రత్యేక సర్వ సభ్య సమావేశము ఏర్పాటు చేయడమైనది. కావున, అందరు సభ్యులు హాజరు కావలసినదిగా కోరడమైనది.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది.16-07-2021.

సెక్రటరీ,
వియవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎజెండా</u>

**1/425 -** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు రాష్ట్రములోని వివిధ పట్టణ స్థానిక సంస్థలు అమలు చేయుచున్న ఆస్తి పన్ను మదింపు విధానములో సంస్కరణలు చేయుచూ రాష్ట్ర ప్రభుత్వం వారు తేది.23-11-2020న ఆంధ్రప్రదేశ్ గెజిట్ నందు ప్రకటించిన ఆర్డినెన్సు నెం.16/2020 మరియు తేది.24-11-2020న జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.198 లోని "ఆస్తిపన్ను" మదింపు నియమాలు-2020లను కౌన్సిల్ వారి దృష్టికి తీసుకురావటమైనది. తదుపరి జి.ఓ.ఎం.ఎస్. నెం.198 ప్రకారము నివాస భవనములపై 0.15% మరియు నివాసేతర భవనములపై 0.30% చొప్పున ది.01-04-2021 నుండి "మూలధన విలువ" (క్యాపిటల్ వాల్యూ) ప్రకారము ఆస్తిపన్ను రివిజన్ చేయు అంశము కౌన్సిల్ వారి తీర్మానము నెం.104, తేది:03-02-2021 నందు ఆమోదించియున్నారు. మరియు సదరు జి.ఓ. నందు నియమముల ప్రకారము ది.05-06-2021న ప్రాధమిక నోటిఫికేషన్ జారీ చేయటమైనది. సదరు నోటిఫికేషన్ పై సలహాలు మరియు అభ్యంతరములను ది.05-06-2021 నుండి ది.05-07-2021 వరకు స్వీకరించటమైనది. సుమారుగా మూడు సర్కిల్స్ కార్యాలయ పరిధిల యందు 2,840 అభ్యంతరములు మరియు సూచనలను స్వీకరించడమైనది. తుది నోటిఫికేషన్ జారీచేయుటకు ముందుగా సదరు అభ్యంతరములు మరియు సూచనలపై కౌన్సిల్ వారి నిర్ణయము తీసుకొనవలసి యున్నది.

కావున పై విధానము ప్రకారము ఆస్తి పన్ను సంవత్సరపు అద్దె విలువ నుండి మూలధన విలువపై ఇంటి పన్ను నిర్ణయించు విధానము ద్వారా గౌరవ కౌన్సిల్ సభ్యుల సలహాలు, అభ్యంతరములు మరియు సూచనల మేరకు తగు నిర్ణయము కొరకు మరియు వివిధ వర్గముల నుండి తీసుకొనిన సూచనలు, అభ్యంతరముల పైన కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ1-120816/2020)

సెక్రటరీ,
వియవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు
మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహార్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**దీ.19-07-2021 సోమవారం ఉదయం గం.10-30 ని.లకు జరగవలసిన**

**విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1/425 | సమావేశము వాయిదా వేయడమైనది. |

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.